## నియమభంగ ఆక్షేపణ (రూల్ 342-350)

సభా కార్యక్రమాల క్రమబద్ధీకరణ విషయంలో నియమావళి లేక రాజ్యాంగచట్టపు పరిచ్ఛేదాలను అన్వయించటానికి గాని లేదా అమలు జరవటానికి గాని సంబంధించి ఉంటుంది నియమభంగ ఆక్షేపణ, ఏ సభ్యుడైన నియమ భంగ ఆక్షేపణను చేసినప్పుడు, సభాసమక్షంలో ప్రసంగిస్తున్న సభ్యుడు నియమభంగ ఆక్షేపణను తీసుకురాదలచిన సభ్యునకు వెంటనే అవకాశాన్ని యిస్తూ కూర్చుండాలి. తత్ఫలితంగా సభా సమక్షంలో జరుగుతున్న కార్యక్రమం తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఆ నియమభంగ ఆక్షేపణను తీసుకురాదలచిన సభ్యుడు ఆ సమయంలో సభా సమక్షమందున్న కార్యక్రమానికి సంబంధించిన కార్య విధానాన్ని ప్రస్తావించాలి. ఆ విషయం ఆనాటి కార్యక్రమ పట్టికలో చేర్చిన అంశాలకు సంబంధించి ఉండాలి.

### నిర్ణయం : (రూల్ 342)

ఆక్షేపణ తెల్పిన విషయం నియమభంగ ఆక్షేపణా కాదా అన్న విషయాన్ని సభాపతి నిర్ణయిస్తారు. సభా కార్యక్రమాలను క్రమబద్ధం చేసేందుకు ఉద్దేశించిన నియమావళిని లేక రాజ్యాంగ చట్టపు పరిచ్ఛేదాలను అన్వయం చేయవలసిన అవసరం ఉందా లేక సభ్యుడు తీసుకువచ్చిన నియమ భంగంలోని విషయాంశం సభాపతి అధికార పరిధిలోనిదేనా అన్న విషయాలను సభాపతి నిర్ణయిస్తారు. ఆ విషయాల్లో సభాపతి నిర్ణయం తుది నిర్ణయం అవుతుంది.

## నియమభంగ ఆక్షేపణ చేయదగు సమయం :

సభా కార్యక్రమాల క్రమబద్ధీకరణకు సంబంధించిన నియమావళి లేదా రాజ్యాంగ చట్టపు పరిచ్ఛేదాల లోని నిర్దేశాలకు వైరుధ్యం అంటే భంగం ఏర్పడినప్పుడు నియమభంగ ఆక్షేపణను చేయ వచ్చును. ఆక్షేపణాంశం ఆ సమయంలో సభా సమక్షంలో ఉన్న కార్యక్రమానికి సంబంధించి ఉండాలి. నియమభంగ ఆక్షేపణ సభా క్రమశిక్షణకు చెందినదిగాని లేక సభా సమక్షంలో ఉన్న కార్యక్రమ ఏర్పాటుకు చెందినదిగాని అయిన యెడల, ఆ సమయంలో సభా సమక్షంలో ఉన్న కార్యక్రమ అంశం పూర్తియై వేరొక అంశానికి ఉపక్రమించే సమయంలో నియమభంగ ఆక్షేపణను చేయుటానికి సభాపతి సభ్యుని అనుమతింపవచ్చును. కాని ఈ సందర్భంలో ఎటువంటి చర్చను అనుమతించ రాదు. సభాపతి తాను ఉచితమని భావించిన తన నిర్ణయాన్ని తెలిపేముందు ఆ విషయానికి సంబంధించి సభ్యుల అభిప్రాయాలను సభాపతి వినవచ్చు.

ఏ సభ్యుడైనా ఈ క్రింది విషయాలపై నియమభంగ ఆక్షేపణలను తీసుకురాకూడదు.

(1) సమాచారాన్ని అడగటానికి :

(2) తన స్థితిని వివరించటానికి :

(3) ఏదేని విషయం పై లేక ప్రతిపాదనపై సభాభిప్రాయాన్ని అడిగేటప్పుడు :

(4) ఊహాజనితమైన విషయాన్ని :

(5) విభజన గంటలు మ్రోగలేదు లేక వినిపించ లేదు. నియమంగ ఆక్షేపణ ప్రివిలేజ్ కాదు. ఇంకా సమాచారాన్ని రాబట్టటానికి గాని లేదా వరాలను కోరటానికి నియమభంగ ఆక్షేపణను చేయరాదు.

**నియమభంగ ఆక్షేపణ చేయవలసిన విధం :**

నియమభంగ ఆక్షేపణను చేయదలచిన సభ్యుడు తన స్థానం నుండి లేచి నియమభంగ ఆక్షేపణ అని అనాలి. సభాపతి అనుమతించిన యెడల, సభ్యుడు నియమభంగ ఆక్షేపణను రూపొందించుకొని సభకు తెల్పాలి. సభాకార్య విధానానికి సంబంధించి ఏ నియమాన్ని లేక రాజ్యాంగ చట్టపు నిర్దేశాన్ని ఉల్లంఘించారో లేక అలక్ష్యం చేశారో అట్టి నియమాన్ని లేక రాజ్యాంగచట్టపు నిర్దేశాన్ని సభ్యుడు స్పష్టంగా, నిర్దిష్టంగా పేర్కొనాలి. సభ్యుడు నియమభంగ ఆక్షేపణను చేసేటప్పుడు ప్రసంగాన్ని చేయరాదు మరియు ఆ విషయాన్ని సూటిగా చెప్పాలి. అదే విషయానికి సంబంధించి సభలో ఎప్పుడూ నియమభంగ ఆక్షేపణను తీసుకురాకూడదు. నియమభంగ ఆక్షేపణకై మరో నియమభంగ ఆక్షేపణ ఉండదు.



# 5

## ఆంధ్రప్రదేశ్
## శాసన సభ కార్య విధానం
## సంపుటి

# నియమభంగ ఆక్షేపణ




ఆంధ్రప్రదేశ్ శాసన మండలి
సచివాలయం, వెలగపూడి, అమరావతి.